## హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు నిధులు



రుక్మాపూర్‌లో హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

న్యాల్‌కల్, అక్టోబర్ 4 : మండల పరిధిలోని గుంజోట్టి, మిర్జాపూర్(ఎన్), రుక్మాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. ఆయా గ్రామాల్లోని ప్రధాన చౌరస్తాలో జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, ముంగి ఎంపీటీసీ ప్రత్యేక నిధులతో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. హైమాస్ట్ లైట్లను మాజీ జడ్పీటీసీ చంద్రప్ప, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సర్పంచ్‌లు చెన్నమ్మ, మల్లారెడ్డి ప్రారంభించారు. హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన ఎంపీ బీబీపాటిల్, ఎంపీటీసీ విజయలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, నర్సింహులు, మారుతి, ఈరన్న పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

న్యాల్‌కల్, అక్టోబర్ 4 : ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని సర్పంచ్ మారుతీయాదవ్ తెలిపారు. బుధవారం మల్గి గ్రామంలో స్థానిక ఆలయానికి భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామశివారులోని గుట్టపైన వెలిసిన నవనాథ్ సిద్ధిలింగేశ్వరస్వామి ఆలయానికి వెళ్లడానికి సీసీరోడ్డు ర్యాణానికి జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు రూ. 5 లక్షల మంజూరు చేశారన్నారు. కొందరు దాతలు సైతం ఆర్థికసాయం అందించారని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో భక్తుల ఇబ్బందులు తీరుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శివనం శ్రీపతి, ఆలయ కమిటీ అధ్యక్షుడు సిద్ధారెడ్డి, నాయకులు విఠల్, రమేశ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద చికిత్సతో ఆరోగ్యం



తుర్కవడగామలో విద్యార్థులకు వైద్యపరీక్షలు

కంగ్టి, అక్టోబర్ 4 : ప్రతిఒక్కరూ ఆయుర్వేద ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కంగ్టి ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని తుర్కవడగామలో ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి, ఆయుర్వేద మందులు అందజేశారు. ఆయుర్వేద వైద్య చికిత్సతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు. ప్రతిరోజూ గంటపాటు వ్యాయామం, యోగా, ధ్యానం చేస్తే మానసిక ప్రశాంతతోపాటు ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో కంగ్టి పీహెచ్‌సీ వైద్యాధికారి నాగమణి పాల్గొన్నారు.

## ముదిరాజ్ మండల కమిటీ ఎన్నిక



మండల అధ్యక్షుడు సత్యనారాయణను సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

కోహీర్, అక్టోబర్ 4: ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడిగా దిగ్వాల్ గ్రామానికి చెందిన అల్గోల సత్యనారాయణను జహీరాబాద్ తాలూకా అధ్యక్షుడు శంకర్, రాష్ట్ర కార్యదర్శి సంగప్ప ముదిరాజ్ నియమించారు. బడంపేట గ్రామంలోని రాచన్న ఆలయ ఆవరణలో బుధవారం ముదిరాజ్ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడిగా సత్యనారాయణముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌ను నియమించారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు ఉన్నారు.

# ఆడబిడ్డలకు సర్కారు సారె

- రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్
- ఆయా గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ



సదాశివపేటలో మహిళలకు బతుకమ్మ చీరలను అందజేస్తున్న చైర్మన్ చింతా ప్రభాకర్



కొండాపూర్‌లో చీరలు అందజేస్తున్న టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్

కొండాపూర్/ సదాశివపేట/ అమీన్‌పూర్/ న్యాల్‌కల్/ కోహీర్, అక్టోబర్ 4 : అభివృద్ధి అంటేనే తెలంగాణ అని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. కొండాపూర్ మండలకేంద్రంలో బుధవారం రూ. 35లక్షలతో నిర్మించిన గ్రంథాలయ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని మతాల పండుగలను గౌరవిస్తుందన్నారు. అధికారికంగా బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ పండుగలను నిర్వహిస్తున్నదన్నారు. ప్రజలు గ్రంథాయాలన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మహిళలకు బతుకమ్మ పండుగ చీరలను చైర్మన్ చింతా ప్రభాకర్ అందజేశారు. కార్యక్రమంలో గ్రంథలయ సంస్థ జిల్లా చైర్మన్ నరహరిరెడ్డి, ఎంపీడీవో మధులత, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మ్యాకం విఠల్, జడ్పీటీసీ పద్మావతీపాండురంగం, ఎంపీపీ మనోజ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మీరాంచందర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు రుక్మొద్దీన్, ఎంపీటీసీ ఫోరం మండలాధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లు ప్రకాశ్, ఎంపీటీసీ రాందాస్, బీఆర్ఎస్ నాయకులు జగదీశ్వర్, గోవర్ధన్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, మాణిక్య ప్రభ, ఇంద్రారెడ్డి, మోహన్‌గౌడ్, సంతోష్‌రెడ్డి, మోహన్‌రాజ, ప్రభుదాస్, సత్యానందం, శ్యామ్‌రావు పాల్గొన్నారు.

### మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఆడబిడ్డలకు తెలంగాణ సర్కారు సారె అందజేస్తున్నదని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. సదాశివపేట మున్సిపాలిటీలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రభుత్వం ఆడబిడ్డలకు చీరలను పంపిణీ చేస్తున్నన్నారు. తెలంగాణ ప్రభుత్వం సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ, వైస్ చైర్మన్ చింతా గోపాల్, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, గుండు రవి, ప్రకాశ్, విద్యాసాగర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అంజన్న పాల్గొన్నారు.



అమీన్‌పూర్ : మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

### బతుకమ్మ చీరల పంపిణీ

అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో మహిళలకు మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, కౌన్సిలర్లు కల్పనాఉపేందర్‌రెడ్డి, కొల్లూరి చంద్రకళ గోపాల్, బిజిలి రాజు, నవనీతాజగదీశ్, కవితాశ్రీనివాస్‌రెడ్డి, బోయిని బాలమణీబాలరాజు, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యూనూస్, నాయకులు శేఖర్, కొల్లూరి యాదగిరి, చౌటకూరి మహిపాల్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

### న్యాల్‌కల్ మండలానికి చేరిన బతుకమ్మ చీరలు

న్యాల్‌కల్ మండలానికి 12,480 బతుకమ్మ చీరలను ప్రభుత్వం కేటాయించినట్లు తహసీల్దార్ రాజిరెడ్డి, ఎంపీడీవో వెంకట్‌రెడ్డి తెలిపారు. న్యాల్‌కల్ ఎంపీడీవో కార్యాలయం నుంచి గ్రామపంచాయతీలకు బతుకమ్మ చీరలను తరలించారు. గురువారం నుంచి ఆయా గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తామని తెలిపారు.

### కోహీర్ మండలానికి 12,840 బతుకమ్మ చీరలు

కోహీర్ మండలంలోని ఆయా గ్రామాల మహిళల కోసం ప్రభుత్వం 12,840 బతుకమ్మ చీరలను సరఫరా చేసింది. కోహీర్‌లోని ఎంపీడీవో కార్యాలయం నుంచి పంచాయతీ కార్యదర్శులు గామాలకు చీరలను తరలించారు. బతుకమ్మ చీరలను రేషన్ డీలర్లు, కార్యదర్శులు పంపిణీ చేయనున్నారు. చీరల పంపిణీని జయప్రదం చేయాలని తహసీల్దార్ కోరారు.

# నల్లవాగు నీరివ్వాలి

- నల్లవాగు నీటి సరఫరాలో అధికారుల నిర్లక్ష్యం
- ప్రజాప్రతినిధుల ఆగ్రహం
- సమస్యలను పరిష్కరించాలి
- జడ్పీటీసీ నర్సింహారెడ్డి, ఎంపీపీ సుశీల
- సర్వసభ్య సమావేశంలో గ్రామాల్లోని సమస్యలపై చర్చ




కల్హేర్ మండల పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ నర్సింహారెడ్డి

కల్హేర్, అక్టోబర్ 4 : సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమంతోపాటు వ్యవసాయం, ఆరోగ్యం, విద్యారంగాలకు పెద్దపీట వేస్తున్నారని జడ్పీటీసీ నర్సింహారెడ్డి, ఎంపీపీ సుశీల అన్నారు. బుధవారం మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అంశాలవారీగా ప్రజాప్రతినిధులు చర్చించారు. రైతుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, అందుకు విరుద్ధంగా నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి పంటలకు సాగునీరు అందడం లేదని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఫిర్యాదు చేశారు. పనితీరు మార్చుకోని అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నల్లవాగు చివరి ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరందించేందుకు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చేస్తున్న కృషిని అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. నల్లవాగు కాల్వల మరమ్మతులను నిలిపి వేసిన కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెచ్చి, పనులు పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. ఆయకట్టు చివరి రైతు వేసిన పంటకు నల్లవాగు నీటిని విడుదల చేయాలని కోరారు. ప్రతి సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తెచ్చినా పరిష్కరించడం లేదన్నారు. పంటల రుణమాఫీపై బ్యాంకు అధికారులు ఇష్టారీతిగా వ్యవహరించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే సరుకులు నాణ్యతగా ఉండడం లేదని బీబీ పేట్ సర్పంచ్ రవీందర్‌రెడ్డి ఆరోపించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు త్వరలో బిల్లులు మంజూరు చేస్తామని ఎంపీవో తెలిపారు. మాసాన్‌పల్లి వైకుంఠధామంలో అంత్యక్రియలు జరగడం లేదని వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి తెలిపారు. కల్హేర్ – మాసాన్‌పల్లి రోడ్డు మార్గాన్ని బాగు చేయాలని కృష్ణాపూర్ సర్పంచ్ కోరారు. వరి పంట చేతికి రాకముందే పంట నూర్పిడి కోసం రైతులు రోడ్లను ఆక్రమిస్తున్నారని సభ్యులు ఫిర్యాదు చేశారు. బీటీరోడ్లపై రైతులు రాళ్లు పెడుతున్నారని, రైతులు రోడ్లపై రాళ్లు పెట్టకుండా సర్పంచ్‌లు చర్యలు తీసుకోవాలని జడ్పీటీసీ నర్సింహారెడ్డి సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జడ్పీటీసీ, ఎంపీపీ పిలుపునిచ్చారు. సమావేశంలో తహసీల్దార్ బాలశంకర్, ఎంపీడీవో సంగ్రామ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఘనీ, మార్డి సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సంగప్పతోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### తపాలా సిబ్బంది ఆందోళన

కోహీర్, అక్టోబర్ 4 : తపాలాశాఖలో అనేక ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని దిగ్వాల్ పోస్టాఫీసు పరిధిలోని సిబ్బంది బుధవారం విధులను బహిష్కరించారు. ప్రజలకు ఉత్తరాలను అందజేస్తున్న తమకు సరిపడా వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

**GENERAL PUBLIC NOTICE**

The General Public are hereby informed that my clients namely Smt. Kavitha Yellanki, Sri Somireddy Srikanth Reddy, Sri Manohar Boga intends to purchase the Residential Plot bearing Nos. 68, 89, 93, 94 in B.D.L. Officers Colony (Grampanchayath Approved Layout) in Survey Nos. 157,158,159 & 160, situated at Nandigama (V), Patancheru (M), Sanga Reddy District, for valid sale consideration from the original owner namely Sri Gobindram Babani, S/o. Sri Sirumal Babani, through his Agreement Holder namely Mr. Janaveni Ramesh, S/o. Sri Rajamallu and paid the amount to him towards advance sale consideration.

Hence if any body is/are having any objection/s he/she/they may contact the undersigned with all relevant original documents pertaining to above said property immediately, otherwise my clients shall complete the purchase transaction. Thereafter any objection/s will not be entertained.

**SAMUDRALA CHANDRAIAH**
Advocate
H.No.11-6-399, Cherukuthota Colony, Saroornagar, Hyderabad,
**Cell No. 9440344150, 8520063863.**